www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 5 ఏప్రిల్ 2024
5
అన్నమయ్య

పింఛన్ల పంపిణీ పారదర్శకంగా జరగాలి

ప్రజాశక్తి-కురబలకోట(మదనపల్లె)

పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కురబలకోట మండలం, అంగళ్లు రైతు భరోసా కేంద్రంలో పంపిణీ చేసే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ వార్డు సచివాలయాల ద్వారా మరియు సచివాలయాలకు రాలేని సచివాలయ సిబ్బంది పెన్షనర్ల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెన్షన్ పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా 100 శాతం పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం పెన్షన్ పంపిణీ 75 శాతం పూర్తయిందని 6వ తేదీ నాటికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తహశీల్దార్తో మాట్లాడి పెన్షన్లు ఎలా ఇస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ హరిప్రసాద్, తహశీల్దారులు, ఎంపిడిఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేకోడూరు జనసేన అభ్యర్థి మార్పు

భాస్కర్‌రావు స్థానంలో అరవ శ్రీధర్
చక్రం తిప్పిన రూపానందరెడ్డి?



ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రైల్వేకోడూరు

రైల్వేకోడూరు జనసేన టికెట్‌ను అరవ శ్రీధర్ దక్కించుకున్నారు. ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. రైల్వేకోడూరుకు యనమల భాస్కర్‌రావు పేరును ప్రకటించారు. అప్పట్లో ఎవరికీ తెలియని వ్యక్తికి టికెట్ ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో జనసేనలో అంతర్మథనం నెలకొంది. ఆయన అభ్యర్థిత్వంపై సర్వేల్లో సానుకూలత రాలేదు. మిత్రపక్షమైన తెలుగుదేశం వైపు నుంచి కూడా అనుకూలత లేకపోవడంతో మరింత లోతుగా అధ్యయనం చేశారు. ప్రత్యామ్నాయ అభ్యర్థి ఎంపికపై దృష్టి సారించింది. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా ముక్కావారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ టికెట్ పేరు అనూహ్యంగా తెరపైకి రావడం దక్కడం చర్చనీయాంశంగా మారింది. జనసేన రైల్వేకోడూరు అభ్యర్థిత్వం మార్పుపై సీరియస్‌గా దృష్టి సారించింది. టిడిపి అభ్యర్థికి ఆర్థిక, అంగ, అనువర బలం కలిగిన ముక్కావారిపల్లికి చెందిన టిడిపి రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పావులు కదిపినట్లు తెలుస్తోంది. వైసిపి తరుపున బదవ విదత ఎన్నికల బరిలో నిలిచిన కోరముట్ల శ్రీనివాసులుకు ధీటైన అభ్యర్థిగా కూటమి తరుపున స్థానికుడు, అందరికీ పరిచయం కలిగిన అభ్యర్థి అరవ శ్రీధర్ నిలబెట్టడంలో క్రియాశీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.

నేటి నుంచి షర్మిల బస్సుయాత్ర

8 రోజులు..ఏడు నియోజకవర్గాల్లో ప్రచారభేరి
కాశినాయన మండలం నుంచి ప్రారంభం

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/వేంపల్లె/కాశినాయన

పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం నుంచి జిల్లాలో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ నెల ఐదు నుంచి 12వ తేదీ వరకు కడప పార్లమెంట్ పరిధిలోని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దు టూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ నియోజ కవర్గాల్లో పర్యటించనున్నారు. ప్రతి రోజూ బస్సుయాత్ర ఉదయం 9.45 గంటల నుంచి రాత్రి 9.45 గంటల వరకు ప్రచారం సాగనుంది. ఐదవ తేదీన బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు, గోపవరం మండలాల కేంద్రాల మీదుగా ఎన్నికల ప్రచారం సాగనుంది. ఆరు. బద్వేల్, అట్లూరు, కడప, ఏడవ దువ్వూరు, చాపాడు, ఖాజీపేట, మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, ఎనిమిదిన కమలాపురం, వల్లూరు, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లి, 10న చక్రాయపేట, వేంపల్లె, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, 11న తొండూరు, యర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు, మైలవరం, 12న జమ్మలమడుగు, పెద్దముడియం, ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల పర్యటనతో బస్సుయాత్ర ముగుస్తుంది. బస్సుయాత్రలో షర్మిలతో పాటు పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, బద్వేలు నియోజకవర్గం అభ్యర్థి విజయజ్యోతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కూడా ఉంటారు. షర్మిల చేపట్టే బస్సు యాత్రకు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, డిసిసి అధ్యక్షులు శ్రీరాములు, బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి ఎన్.డి.విజయజ్యోతి కోరారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపించాలని కోరారు. ఇటు కేంద్రంలో, అటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చే విధంగా ప్రజలు అందరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

నేటి పర్యటన వివరాలిలా...

బద్వేలు నియోజ కవర్గంలోని కాశినాయన మండలంలోని అనుగుంపల్లె వద్ద శుక్రవారం ఉదయం 9.30 గంటలకు బస్సుయాత్ర ప్రారంభం అవుతుంది. ఇటుకలపాడు, సావిశెట్టిపల్లె, ఆకుల నారాయణపల్లె, వరికుంట, బాలయ్యపల్లె మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రమైన నర్సాపురానికి చెరుకుంటుంది. గోవిటివారిపల్లె, గంగన్నపల్లె, మిద్దెల గ్రామాల మీదుగా కలసపాడు మండలంలోనికి చేరుకుంటుంది. కలసపాడులో సెయింట్ పాల్ చర్చిని మధ్యాహ్నం 3 గంటలకు సందర్శిస్తారు. అనంతరం మహానందిపల్లె, మామిళ్లపల్లె, లింగారెడ్డిపల్లె, శంకవరం క్రాస్, [illegible] మీదుగా సాయంత్రం 5.30 గంటలకు పోరుమామిళ్లకు చేరుకుంటుంది. అక్కడ నుండి బి.కోడూరు మండలం పాయలకుంట్ల మీదుగా రాత్రి 7.45కు బద్వేలుకు బస్సుయాత్ర చేరుకుంటుంది. అక్కడ నుండి అట్లూరు మీదుగా కడపకు చేరుకుంటుంది.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పి, అధికారులు, విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లి

ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్, ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెమోక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటన్నారు. ఒక ఓటు మంచి సమాజాన్ని సృష్టిస్తుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకొనే శక్తి ఓటు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు అందర్నీ ఉత్సాహపరిచే విధంగా విద్యార్థులు ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పెద్ద ఎత్తున సిబ్బందిని వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే 13వ తేదీ జరిగే పోలింగ్ నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్లు, సి విజిల్ యాప్ అందుబాటులోకి తీసుకోవడం జరిగిందని ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎటువంటి ఫిర్యాదులు ఉన్న వెంటనే తెలియజేయవచ్చునన్నారు. ఈ ఎన్నికల ఓటింగ్ శాతం హైరేంజ్‌లో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలన్నారు. ఎస్పి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా వాక్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదన్నారు. జిల్లాలోని పోలీస్ రెవెన్యూ ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహశీల్దారులు, ఎంపిడిఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీలేరు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పీలేరు నియోజకవర్గం ఓటరు నమోదు అధికారిణి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్.డి.సి రమా తెలిపారు. పీలేరు సహాయ ఎన్నికల అధికారి మహబూబ్ బాష ఆధ్వర్యంలో ఓటు హక్కు, ఓటు విలువ, ఓటు ఆవశ్యకతలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక తహశీల్దారు కార్యాలయం నుంచి నెహ్రూ బజార్, సాయిబాబా గుడి వీధి, అంబేద్కర్ సర్కిల్, ఎల్.బి.ఎస్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండు మీదుగా గాంధీ సర్కిల్ వరకు నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి అందరి చేత ఓటు హక్కు సద్వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కెవి పల్లి, కలికిరి మండలాల ఎన్నికల సహాయ అధికారులు నయాజ్ అహ్మద్, విజయ కుమారి, ఇతర మండలాల ఎన్నికల సహాయకులు, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బందితో పాటు పీలేరు సిఐ మోహన్ రెడ్డి, సిబ్బంది, ఎంఇఒలు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, వెలుగు ఎపిఎం లక్ష్మణ్ రెడ్డి, ఐసిడిఎస్ పీలేరు ప్రాజెక్టు సిడిపిఒ రాజమ్మ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం నటరాజన్, మాజీ సైనికోద్యోగులు, ప్రభుత్వ పెన్షన్ దారుల సంఘం, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, వికలాంగుల సంక్షేమ సంఘం, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీట్ల కోసం.. ప్రయాణికుల పాట్లు

ప్రజాశక్తి-పీలేరు

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలనుకునే ప్యాసింజర్లకు బస్సుల్లో సీట్ల కోసం ఫీట్లు తప్పడం లేదు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బస్సు యాత్ర సందర్భంగా జనాన్ని సమీకరించడం కోసం మూడు రోజులుగా ఆర్టీసీ బస్సులను తరలించడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం పీలేరు నుంచి వివిధ ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణం చేయాలనుకున్న ప్యాసింజర్లు గంటల కొద్దీ బస్టాండులో నిరీక్షించక తప్పడం లేదు. కనీసం కూర్చోవడానికి కూడా తగినంత స్థలం లేక నిలబడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు తాము వెళ్లాలనుకున్న మార్గంలో నడిచే బస్సులు ఎప్పటికో రావడం జరుగుతోంది. బస్టాండుకు వచ్చిన బస్సులో సీట్లు సొంతం చేసుకోవడం కోసం వారు నానా యాతనలు 9 పడాల్సి వస్తోందని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గురువారం శుభకార్యాలకు మంచి రోజు కావడంతో వివాహాలు, గృహ ప్రవేశాలకు వచ్చేవారు, తిరిగి వారి గమ్యాలకు వెళ్లేవారు. ఇతర పనులపై వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు సమయానికి వెళ్లలేక, తిరిగి రాలేక తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఈ పాపం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనిని, ఇందుకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కొందరు ప్రయాణికులు తమ బాధను వ్యక్తం చేశారు.

తిరుపతి వెళ్లే బస్సులో సీట్ల కోసం ప్రయాణికులు పడుతున్న పాట్లు

ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పీలేరు

ఉమ్మడి చిత్తూరు జిల్లా, పీలేరులో శ్రీవిజయ గణపతి ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గురువారం పీలేరులో జరిగిన ఈ ఎన్నికలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా కానుకుర్తి హరిబాబు నాయుడు, అధ్యక్షులుగా ఎస్ ఎల్ఆర్ బాబురెడ్డి, ఉపాధ్యక్షులుగా తాటిపర్తి రామకృష్ణ, పిఎన్ఆర్ పెనబడి హరిప్రసాద్, రమణారెడ్డి, కార్యదర్శిగా చిన్నికృష్ణ, ఉప కార్యదర్శిగా నాదర్ల శ్రీనివాసులు, ఇతీష్, ఫూలన్ బాష, కోశాధికారి బాలరాజు, కార్యనిర్వాహక సభ్యులుగా నారాయణ రెడ్డి, జయచంద్ర, ఎల్లయ్య, రమేష్ నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, చంద్రారెడ్డి, రవి, ఖాదర్ బాష ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వాస్పత్రిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని జెసి పర్మాన్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో నూతన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు, ప్రజలకు చల్లని మజ్జిగ చల్లని తాగు నీరు ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. తహశీల్దార్ జయన్న మాట్లాడుతూ రెవెన్యూ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రోజూ చల్లని మీరు చల్లని మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భయ్యారెడ్డి, డాక్టర్ జెబి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీ చౌడేశ్వరి ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ధర్మకర్త పల్లా రఘుపతి, ఆలయ ధర్మకర్త మార్కాపురం వెంకటేశ్వర్లు, డాక్టర్ మహేశ్వర రాజు, సూపరింటెండెంట్ డేవిడ్ కుమార్ పాల్గొన్నారు.

శక్తి వనరులను పొదుపుగా వాడాలి

ప్రజాశక్తి - రాయచోటి

శక్తి వనరులను దుర్వినియోగం చేయకుండా పొదుపుగా వాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో ఎనర్జీ క్లబ్ ఆధ్వర్యంలో శక్తి వనరుల సద్వినియోగంపై విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి శక్తివనరులను పొదుపుగా వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ ఆదా కోసం ప్రతి ఒక్కరు ఐదు నక్షత్రాల విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు నబిరసూల్, ఉమాదేవి, విజయ సారధిరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

ప్రజాశక్తి-మదనపల్లె/రామసముద్రం

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని ఇవిఎం స్ట్రాంగ్ రూములు పరిశీలన, పప్పిరెడ్డిపల్లె పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు, రామసముద్రం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్, ఎస్పి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ర్యాంపు, మెడికల్ కిట్టు తాగునీరు, నీటి వసతితో మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్ పరికరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని మ్యాపింగ్ చేసి ఆ పోలింగ్ కేంద్రం నెంబరు పెయింటింగ్ చేయించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనెల పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్‌తో పాటుగా బిఎల్ఒ, విఆర్ఎను వారికి సహాయకులుగా అందుబాటులో ఉంచాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వారి సమీపాన ఉన్న పోలింగ్ కేంద్రం లొకేషన్, బిఎల్ఒ, లేదా విఆర్ఎ ఫోన్ నెంబర్ వారికి తెలిసేటట్లు అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వీడియో కవరేజ్, వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేసే వ్యక్తి పూర్తి వివరాలను మరియు వీడియో కవరేజ్ చేసే వ్యక్తి పేరు ఫోన్ నెంబర్ తదితర వివరాలు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఇవ్వాలన్నారు. ఎన్నికలను ప్రతి ఒక్కరూ చాలెంజిగా తీసుకొని ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ హరిప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : క్రీడలతో ఆరోగ్యం సాజీరకద్రత్వంతో పాటు మానసిక వికాసం లభిస్తుందని అన్నమాచార్య కళాశాల వైస్ చైర్మన్ చొప్ప యల్లారెడ్డి పేర్కొన్నారు. బోయినపల్లి లోని అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో వారం రోజులుగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్-2024 తేడా పోటీలు ముగింపు ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఏదో ఒక రకమైన క్రీడలలో పాల్గొనాలని, అది శరీరానికి మంచి వ్యాయామాన్ని ఇవ్వడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో కూడా అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించిన మధును ప్రత్యేకంగా అభినందించారు. ముందు కూడా స్పోర్ట్స్ మీట్‌ను తమ కళాశాలలో ప్రతి ఏటా నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చొప్ప గంగిరెడ్డి, చైర్మన్ రామచంద్రారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బి.నాగమణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై ఆరోపణలు తగవు

ప్రజాశక్తి-పీలేరు : సామాజిక పెన్షన్ల పంపిణీ కోసం ప్రభుత్వం అవసరమైన నగదు సర్దలేక, తమ తప్పు బయట పడకుండా ప్రతిపక్షాలపై నిందలు వేస్తూ రాజకీయ లబ్ధికోరి ఆరోపణలు చేయడం తగదని జనసేన నాయకులు అన్నారు. గురువారం పీలేరులో జనసేన ప్రతినిధుల మీడియా సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శి కలప రవి, పీలేరు మండల జనసేన అధ్యక్షులు మోహన్ కృష్ణ మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇతర రాష్ట్రాల్లో సామాజిక పెన్షన్ల పంపిణీ సజావుగానే జరుగుతున్నా, ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం అది ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి జనసేన నేత పవన్ కల్యాణ్ సినిమా టికెట్లు అమ్మడంపై ఉన్న శ్రద్ధ పెన్షన్లు ఇవ్వడంలో ఉంటే ఇలాంటి జాప్యం ఉండేది కాదన్నారు. మార్చి చివర్లో ఆర్థిక సంవత్సరం ముగింపు సమస్య ఉంటుందని తెలిసినా, లిక్విడ్ క్యాష్ సప్తలేక, పెన్షన్ల పంపిణీలో జాప్యం చేస్తూ, ప్రతిపక్షాలను బూచిగా చూపుతూ లబ్ధి పొందే ప్రయత్నం వైసిపి చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు గురు మోహన్, ప్రధాన కార్యదర్శి గజేంద్ర, లోకనాథ్ పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్	షహరీ
శుక్రవారం (సా)	శనివారం (ఉ)
6.31	4.54

రాజ్యసభ సభ్యుడిగా 'మేడా' ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలో జరిగింది. భారత ఉప రాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ దినకర్ అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి రాజంపేటకు చెందిన మేడా రఘునాథ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి ఆయనకు అభినందనలు తెలిపారు.

రాయచోటిలో కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలను పోలీసులు తీసుకుంటున్నారు. అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాల కవాతు చేపడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. 'భద్రత కల్పించాల్సిన బాధ్యత మాది.. ఓటు వేయా ల్సిన బాధ్యత మీది' అంటూ ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్నారు. సున్నితమైన పోలింగ్ సెంటర్లు, నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కలిసి కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది కవాతు నిర్వహిస్తున్నారు. స్థానికంగా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచి స్తున్నారు. ప్రధానంగా గత ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను దృష్టిలో పెట్టుకొని, తదనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. సున్నితమైన కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. ఈ మేరకు పర్యవేక్షణ బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించారు. ఎన్నికల కోడ్ అమలు వచ్చిననాటి నుంచి సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పోలీసులు, కేంద్ర బలగాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుగవాసి సుబ్రహ్మణ్యం

జిల్లా కేంద్రానికి ధీటుగా అభివృద్ధి చేస్తా : 'సుగవాసి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తాను గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రం రాయచోటికి ధీటుగా రాజంపేటను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, మదనపల్లికు తరలి వెళ్లిన వైద్య కళాశాలను రాజంపేటకు తీసుకు వస్తానని టిడిపి రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. గురువారం పట్టణంలోని ఎ.బి.చంద్రారెడ్డి గార్డెన్స్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్చార్ డ్యాం తెగిపోయి ఆ నీరు ఒకసారిగా అన్నమయ్య డ్యామ్ పై పడటంతో ప్రాజెక్టు తగ్గిపోయి పరివాహక ప్రాంతాలను తుడిచిపెట్టుకుపోయిందని, అధికార వైసిపి వరద బాధితులకు నేటికీ సంపూర్ణ సహకారం అందించలేదని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మొట్టమొదట పించా, అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. రాజంపేట మండలంలో అధిక శాతం వ్యవసాయదారిత కుటుంబాలు ఉండడం చేత సాగునీరు లేక గల్ఫ్‌కు వలసలు పోతున్నారని, వలసలను అరికట్టేందుకు సాగు, తాగునీరు అందించి వ్యవసాయదారిత పరిశ్రమలు తీసుకొచ్చి వలసలు నియంత్రిస్తానని తెలియజేశారు. రాజంపేటలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని నియోజకవర్గంలో టిడిపి విజయమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్, రూరల్ మండల అధ్యక్షులు సుబ్బనరసయ్య నాయుడు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు

- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని వక్కావాండ్లపల్లె గ్రామాన్ని సందర్శించి నీటి సమస్యపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వక్కావాండ్లపల్లె గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ఎస్‌డిఆర్ఎఫ్ నిధులతో ప్రతిరోజు ఒక ట్యాంకర్ చొప్పున ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసేందుకు వెంటనే ప్రపోజల్ పంపాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. ఈ గ్రామంలో 33 ఇల్లు, పశువులు గొర్రెలు మేకలు ఉన్నాయని ఇక్కడ నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏప్రిల్ మే జూన్ ఈ మూడు మాసాలు గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం వక్కావాండ్లపల్లెలో ఎంతమంది పెన్షన్ దారులు ఉన్నారు, పెన్షన్ ఎలా అందుతున్నాయి అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ హరిప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ రషీద్‌ఖాన్, డిఇ శ్రీహరి, ఎఇ అశోక్ కుమార్, పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి : ఎస్పి

మాట్లాడుతున్న ఎస్పి కృష్ణారావు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని జిల్లా ఎస్పీ బి.క ృషా?రావు తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆయన నిమ్మనపల్లె పోలీస్ స్టేషన్ ను మదనపల్లె డీఎస్పీ ప్రసాద్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఎస్సై లోకేష్ రెడ్డి సిబ్బందితో కలిసి వారికి ఘన స్వాగతం పలకారు. అనంతరం ఎస్పీ పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో మండలంలోని పరిస్థితులు, పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సమస్యాత్మక గ్రామాలకు తరచూ పోలీసులు వెళ్తూ సమస్యలను ముందుగా గుర్తించేలా సిబ్బందిని ఆదేశించామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని వెంటనే బైండోవర్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై నిశిత పరిశీలన ఉంచాలన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తరచూ పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. ప్రజలందరు తమ ఓటు హక్కును ఎటువంటి భయం, సంకోచం లేకుండా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ఓటరు యొక్క బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు ప్రతిఒక్కరు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలుపరుస్తున్నామని, నిత్యం ఎక్కడికక్కడ వాహనాలను, అనుమానితులను ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లె డిఎస్పి ప్రసాద్ రెడ్డి, మదనపల్లె రూరల్ సర్కిల్ సిఐ సద్గురుడు, ఎస్సై లోకేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు

ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యేనా?

- వాహనదారుల ఇబ్బందులు తీరేనా

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రతరమవుతోంది. ముఖ్యంగా జ్యోతిచౌక్‌లో ద్విచక్ర వాహనాలు అడ్డగోలుగా పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రజలు, వాహనదారులు పేర్కొంటున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నప్పటికీ, సిబ్బంది కొరతతో సమస్యను పూర్తిగా నిర్మూలించలేకపోతున్నారు. ఈ విషయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దుకాణ యజమానులకి ఇబ్బంది కలిగించేలా షాపుల దుకాణాల ముందు అడ్డంగా ద్విచక్ర వాహనాలు నిలపడం, దుకాణదారులు ఇక్కడ పార్కింగ్ చేయకూడదంటే దుర్భాష లాడుతున్నారని దుకాణదారులు వాపోతున్నారు. పోలీస్ వారు ట్రాఫిక్ సమస్యపై దృష్టిసారించి, మదనపల్లి పట్టణం తరహాలో రోడ్డుపై అడ్డంగా ద్విచక్ర వాహనాలు నిలిపిన వాహనాలను స్టేషన్‌కు తరలించి జరిమానా విధించాలని దుకాణ యజమానులు, ప్రజలు కోరుతున్నారు.

శ్రీచైతన్య అకాడమీ విద్యార్థి నవోదయకు ఎంపిక

ప్రజాశక్తి - బి.కొత్తకోట

బహుమతి అందిస్తున్న కరస్పాండెంట్ కేశవరెడ్డి

స్థానిక పట్టణంలోని శ్రీచైతన్య చిల్డ్రన్ అకాడమీ విద్యార్థి నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటాడు. ఇటీవల విడుదలైన జవహర్ నవోదయ విద్యాలయ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించినట్టు ఆ పాఠశాల కరస్పాండెంట్ కె.కేశవరెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి దీక్షిత్ నవోదయ ఫలితాలలో ర్యాంక్ సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. దీక్షిత్ ఎంతో తెలివైన విద్యార్థి అని ప్రశంసించారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థికి బహుమతిని అందజేసి, ప్రత్యేకంగా అభినందించారు.

వైభవంగా గుంటి గంగమ్మ జాతర

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మండలంలోని చింతపర్తి బాహుదానది ఒడ్డున వెలసిన శ్రీ గుంటి గంగమ్మ జాతర గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అమ్మవారికి దీవబోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. చాందినీబండ్లు ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి

జగన్ హయాంలోనే ప్రజలకు మేలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే మేలు జరిగిందని ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనకు, వైసిపి పాలనకు ఉన్నతేడాను, జగనన్న పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ప్రజలను మోసగించేందుకు ప్రతిపక్షాలు గుంపుగా వస్తున్నాయని, వారి దుర్బుద్ధిని గమనించాలని కోరారు. పీలేరు నియోజకవర్గంలో వైసిపి జెండాను రెపరెపలాడించి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఖాదర్, శ్రీనివాసులు, మురళి, నాగరాజ, శీన పాల్గొన్నారు.

అడవిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని సోంపాల్యం పంచాయతీ, చిటిమిరెడ్డిగారిపల్లి గ్రామం, వేపల బీడు అడవిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు గురువారం మధ్యాహ్నం స్థానిక పశువుల కాపరులు గుర్తించారు. సోంపాల్యం పంచాయతీ, చిటిమిరెడ్డిగారిపల్లి సమీపంలోని వేపలబీడు అడవిలో సుమారు 50ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి కుళ్ళిన స్థితిలో ఉండటాన్ని స్థానిక పశువుల కాపర్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ తిప్పేస్వామి ఘటన స్థలంకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృత దేహానికి శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించామని, ఈ ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బిసిలే టిడిపికి వెన్నెముక :'మండిపల్లి'

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో రాచపల్లి పంచాయితీ గంగనేరు క్వార్టర్లో గురువారం ఏర్పాటుచేసిన జయహో బిసి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరై మాట్లాడారు. 1982లో రాష్ట్రంలో ఎక్కడ ఏ కులం ఉందో తెలియదని, ఎక్కడ బిసిలఉంటున్నారో తెలియదని అటువంటి వారిని ఒక వేదికపైకి తెచ్చి సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా చేయడమే కాకుండా పార్లమెంటుకు, ఇటు అసెంబ్లీకి పంపించిన ఘనత టిడిపిదేనని అన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో 2014 నుంచి 2019 వరకు విద్య, ఉపాధి పరంగా కోట్ల రూపాయలతో అనేక పథకాలు తీసుకువచ్చారని అన్నారు. ఒక్క అవకాశం అంటూ 2019లో అధికారంలోకి వచ్చిన సిఎం జగన్ బిసిలను మోసం చేశారని పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే మేలు జరుగుతుందో బిసిలంతా ఆలోచించుకోవాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకువస్తే ప్రతి ఒక్క కార్యకర్తను తమ కుటుంబ సభ్యులుగా చూడడమే కాకుండా సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా గెలిపించుకునే బాధ్యతను తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో రామాపురం మండల బిసి నాయకులు రామకృష్ణ గౌడ్, ఓబులేష్, యువరాజ్, రాజా రామ్మోహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

మండలాన్ని అభివృద్ధి చేస్తా

రాబోవు ఎన్నికల్లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజలు తనను గెలిపిస్తే రామాపురం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీలో నాయునివారిపల్లి, కొలిమివాండ్ల పల్లి, రాళ్లపల్లి, గొల్లపల్లి దళితవాడ, గంగనేరు క్వాటర్స్, వడ్డేపల్లి, రాచపల్లి, సిద్రా వాండ్లపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమం వైసిపితోనే సాధ్యం : 'గడికోట'

ఇంటింటి ప్రచారంలో గడికోట శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వైసిపితోనే సాధ్యమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం కలిబండ గ్రామంలో జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలసి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలోని కోళ్లవాండ్లపల్లె, నత్తివాండ్లపల్లె, మూలపల్లె, దళిత వాడ కస్పా, మురుగు వాండ్లపల్లె , దళితవాడలలో ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. మరింత అభివృద్ధి, సంక్షేమం అందాలంటే జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా, అన్ని ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ఐదేళ్ల పాటు పాలన అందించిన జగన్ సంక్షేమ పాలనకు జనం జేజేలు పలుకుతున్నారని కొనియాడారు. అలాగే ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి నీ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 2019 నుంచి జగనన్న ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో మార్పులు తీసుకు వచ్చిందన్నారు. వాలంటీర్లను ఏర్పాటు చేసి, ఇంటి వద్దనే పింఛన్ దారులకు పింఛన్ అందించారన్నారు. బిసిలంటే బ్యాక్ బోన్ కాస్ట్ అని, బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదని, బిసిలంటే బ్యాక్ బోన్ లాంటి వారని సిఎం నిరూపించారని అన్నారు. వైసిపి పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిపారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని దళితులు చెబుతున్నారని, దళిత పక్షపాతి ప్రభుత్వంగా పేరుగడించామని అన్నారు. మహిళలకు చెప్పిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాపీ చేశారని, చేయూత పథకం ద్వారా తమ ఆర్థికాభివృద్ధికి చేయూతనందించారని తెలిపారు. కార్యక్రమంలో తన వెంట మండల వైఎస్ఆర్ సిపి నాయకులు బాబు రెడ్డి,సింగల్ విండో అధ్య క్షుడు గోవర్దన్ రెడ్డి ,సర్పంచ్ జగన్నాథరెడ్డి, వెంకట రమణ, ఎంపిటిసి గంగులయ్య, గురివిరెడ్డి,అశోక్ రెడ్డి,ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ రఘునాథ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు : డిఇ

ప్రజాశక్తి-కలికిరి

గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ డిఇ అధికారులకు ఆదేశించారు. గురువారం మండలంలోని మరికొంతపల్లి పంచాయతీ కొట్టాల, గుండ్లూరు పంచాయతీ కొర్నమెట్టపల్లి, టీ సంరవారిపల్లి గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యల పట్ల ప్రజలను అడిగి తెలుసుకొని బోరు బావులను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో తాగునీటి సమస్యపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఎక్కడ తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉన్నచోట బోరింగ్ చేయడం, పైపులు లోతు పెంచడం, బోరు మోటార్ల కెపాసిటీ పెంచడం, చేతి బోర్లను మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. లేనియెడల ట్యాంకర్ల ద్వారా నీటిని గ్రామాల్లో సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో యుఓఆర్‌డి పరుశురాం, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చక్రి, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి బోరును పరిశీలిస్తున్న డిఇ

ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తాం

- టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి

మాట్లాడుతున్న ముక్కా రూపానందరెడ్డి

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

వైసిపి పాలనలో గత 15 సంవత్సరాలలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని,తనకు ఒక్క అవకాశం ఇచ్చినట్లయితే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపనందరెడ్డి అన్నారు. గురువారం విజయ కన్వెన్షన్‌లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు స్థానంలోనూ, రైల్వే కోడూరు అసెంబ్లీ స్థానంలోనూ కూటమి అభ్యర్థులను గెలిపించినట్లయితే ఈ ప్రాంతం అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికలలో ఆలోచించి అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని కోరారు. తాను నిస్వార్థంతో రాజకీయంలోకి వచ్చానని ఎలాంటి లాభాపేక్షతో రాలేదని ఒక అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. కూటమిలోని పార్టీలలో చిన్న చిన్నవిభేదాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి అందరిని కలుపుకొని పోయి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. ముప్పై వేల ఓట్లు పైగా మెజారిటీతో గెలిపించడమే తన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజు, మాజీ సర్పంచ్ మలిశెట్టి మురళీధర్ గౌడ్, ముక్కా సాయివికాస్‌రెడ్డి, కట్టా గుండయ్య నాయుడు, గడికోటసుబ్బరాయుడు, వాసుదేవరెడ్డి, మొలకల సుబ్బరాయుడు, కట్టా బాలాజీ, లారీ సుబ్బరాయుడు, అనిత దీప్తి, మెహతాజీ బేగం వాణి, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, ముత్యాల కిషోర్, పుష్పలత సంయుక్త జోగినేని మణి, బాల పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి : డిఎస్‌పి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

పోలీసు కవాతు నిర్వహిస్తున్న డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి

మండలంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మదనపల్లి డిఎస్‌పి పేర్కొన్నారు. గురువారం వెంగంవారిపల్లి గ్రామంలోని బాలినాయుని పల్లె, ఎన్‌టిఆర్ కాలనీ, ఎస్‌సి కాలనీ, గొల్లపల్లె, వెంగంవారి పల్లెలో మదనపల్లె రూరల్ సర్కిల్ సిఐ సద్గురుడు, స్థానిక ఎస్సై లోకేష్ రెడ్డి, ఎస్‌ఎస్‌బి కేంద్ర బలగాలు, స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికలు పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహించ నున్నామని, ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియో గించుకోవాలని ఓటర్లకు భరోసా కల్పించారు. అందులో భాగంగానే ముందస్తుగా అసాం ఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నామని, గ్రామాలలో గుర్తించిన వ్యక్తులను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని వసతులను, పటిష్టమైన భద్రతను ఇప్పటికే సంసిద్ధం చేసి నట్లు పేర్కొన్నారు. ఓటర్లు ఎటు వంటి భయాందోళనలకు గురికాకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవడానికి ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, కేంద్రబలగాలు పాల్గొ న్నారు.

వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

వాల్మీకిపురం : గుర్రంకొండ మండలం మర్రిపాడుకు చెందిన వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో వలంటీర్లు రాజీనామా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ తమకు ప్రజలకు సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించారన్నారు. ఏ రోజు కూడా తాము రాజకీయాల గురించి తమకు కేటాయించిన 50 కుటుంబాలకు చెప్పలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడంలో చిత్తశుద్ధితో పని చేశామన్నారు. ఒక పక్క సంక్షేమ పథకాలు అందించడంతోపాటు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అవసరమైన పత్రాలను అందించడం కోసం మాత్రమే పని చేశామన్నారు.కార్యక్రమంలో వాలంటీర్లు ఖాదర్‌వలిఖాన్, జవహర్‌బాషా, రియాజ్, ఖాజా, నరేష్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాసాపేట గ్రామ పంచాయతీలో నివాసం ఉంటున్న సుంకేసుల సిద్దయ్య గారి కూతురు సుంకేసుల బేబీ ఫాతిమా కి చెందిన పాస్ పోర్ట్ మార్చి 10వ తేదీన పుల్లంపేట మండలం దలవాయిపల్లి నుంచి పుల్లంపేటకు ప్రయాణిస్తున్న సమయంలో నాకు చెందిన ఒరిజినల్ పాస్ పోర్ట్ నెంబర్ U3281686 పోయినది. ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు గాని 9555554959 మొబైల్ నెంబర్‌కు గాని తెలుపగలరు.

పాస్‌పోర్టు పోయినది

మౌలాఆయాజ్ అహామద్, తండ్రి అబ్దుల్ జలీల్, వయస్సు 50 సంవత్సరములు, డోర్‌నెం: 3-145-9-6-4-20, ప్రశాంత్ నగర్, జ్ఞానోదయ స్కూల్ దగ్గర, మదనపల్లి (మం), అన్నమయ్య జిల్లా, ఏ.పీ., నాకు సంబంధించిన పాస్ పోర్టు ఫైల్: HYDR12816892, 13-03-2024 తేదీన వాల్మీకిపురం నుండి మదనపల్లికి బస్‌లో ప్రయాణిస్తుండగా పొరపాటున దారిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

మౌలా ఆయాజ్ అహామద్
సెల్: 9440078846

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు : రాజంపేట (సీనియర్ డివిజన్)
I.A.No.335/2023 in O.S.No:219/2011

గుగ్గిళ్ల వెంకట రమణ వగైరాలు
...పిటిషనర్లు/వాదులు

వర్సస్

మనుబోలు సూర్య నారాయణ డైడ్
2. మనుబోలు సుమిత్రమ్మ, తండ్రి బాబురావు
3. సోమార సునంద, తండ్రి సూర్య నారాయణ
4. మనుబోలు సురేంద్ర బాబు, తండ్రి సూర్య నారాయణ
5. మనుబోలు రవీంద్ర బాబు, తండ్రి సూర్య నారాయణ
నివాసము బలిజపల్లి, రాజంపేట టౌన్, పోస్ట్ & మండలము, అన్నమయ్య జిల్లా.
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

నోటీసు

పిటిషనర్లు, మొదటి ప్రతివాది మరణించిన తరువాత, మీపై దాఖలు చేసిన పై పిటిషన్ సెట్ అసైడ్ ది అంబెట్మెంట్ ఆర్డర్స్ వాయిదా 23.04.2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఉన్నది, మీరు కోర్టుకి హాజరై అక్షేపణలు తెలపని యెడల కోర్ట్ వారు మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
యస్. రవీంద్ర
వాదులపరం అడ్వకేట్, రాజంపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు : రాజంపేట (సీనియర్ డివిజన్)
I.A.No.336/2023 in O.S.No:219/2011

గుగ్గిళ్ల వెంకట రమణ వగైరాలు
...పిటిషనర్లు/వాదులు

వర్సస్

మనుబోలు సూర్య నారాయణ డైడ్
2. మనుబోలు సుమిత్రమ్మ, తండ్రి బాబు రావు
3. సోమార సునంద, తండ్రి సూర్య నారాయణ
4. మనుబోలు సురేంద్ర బాబు, తండ్రి సూర్య నారాయణ
5. మనుబోలు రవీంద్ర బాబు, తండ్రి సూర్య నారాయణ
నివాసము బలిజపల్లి, రాజంపేట టౌన్, పోస్ట్ & మండలము, అన్నమయ్య జిల్లా
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

నోటీసు

పిటిషనర్లు, మొదటి ప్రతివాది మరణించిన తరువాత, మీపై దాఖలు చేసిన పై పిటిషన్ డిలే కండోనేషన్ గాను వాయిదా 23.04.2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఉన్నది, మీరు కోర్టుకి హాజరై అక్షేపణలు తెలపని యెడల కోర్ట్ వారు మీ పరోక్షంమందు పిటిషన్ తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
యస్. రవీంద్ర
వాదులపరం అడ్వకేట్,
రాజంపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు : రాజంపేట (సీనియర్ డివిజన్)
I.A.No. 337/2023 in O.S.No:219/2011

గుగ్గిళ్ల వెంకట రమణ వగైరాలు
...పిటిషనర్లు/వాదులు

వర్సస్

మనుబోలు సూర్య నారాయణ డైడ్
2. మనుబోలు సుమిత్రమ్మ, తండ్రి బాబురావు
3. సోమార సునంద, తండ్రి సూర్య నారాయణ
4. మనుబోలు సురేంద్ర బాబు, తండ్రి సూర్య నారాయణ
5. మనుబోలు రవీంద్ర బాబు, తండ్రి సూర్య నారాయణ,
నివాసము బలిజపల్లి, రాజంపేట టౌన్, పోస్ట్ & మండలం, అన్నమయ్య జిల్లా.
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

నోటీసు

పిటిషనర్లు, మొదటి ప్రతివాది మరణించిన తరువాత, మీపై దాఖలు చేసిన పై పిటిషన్ మిమ్మల్ని యల్. అర్స్ గా చేర్చుటకు వాయిదా 23.04.2024వతేదీ ఉదయం 10:30 గంటలకు ఉన్నది, మీరు కోర్టుకి హాజరై అక్షేపణలు తెలపని యెడల కోర్ట్ వారు మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
యస్. రవీంద్ర
వాదులపరం అడ్వకేట్, రాజంపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు : రాజంపేట (సీనియర్ డివిజన్)
I.A.No: 379/2015 in O.S. No: 61/2002

1. మాసపల్లి వెంకట రత్నమ్మ భర్త సుబ్బ నరసింహులు
2. మాసపల్లి భావన తండ్రి సుబ్బ నరసింహులు,
3. మాసపల్లి వినయ్ తండ్రి సుబ్బ నరసింహులు, కొలిమి వీధి రాజంపేట టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా.
...పిటిషనర్స్/ప్లైంటిఫ్స్

వర్సెస్

5. మాసపల్లి శివ గౌతం తండ్రి సుబ్రహ్మణ్యం,
6. మాసపల్లి లావణ్య తండ్రి సుబ్రహ్మణ్యం, వసంతనగర్, రైల్వే కోడూరు టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా.
...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

పైన తెలిపిన పిటీషనర్స్, పైన తెలిపిన రెస్పాండెంట్స్ అయిన మీపై ఫైనల్ డిక్రీ పొందుటకు పై కోర్టులో పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల 18-04-2024 తేదీన ఉదయం 10:30 కు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షంగా తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
జి. సురేంద్ర,
అడ్వకేట్, రాజంపేట

---

90 శాతం పింఛన్లు పంపిణీ

తంబళ్లపల్లి: మండలంలో 20 గ్రామపంచాయతీలలోని గురువారం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి తెలిపారు. మండలంలో 6, 327 మంది పింఛను దారులకు గాను 5,694 మందికి అందిం చామని 90శాతం పూర్తయి నట్లు తెలిపారు. మిగిలిన వారి కి కూడా బెడ్‌రెస్ట్‌లో ఉన్న నడ వలేని వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేయాలని సచివాలయ ఉద్యోగు లను ఆదేశించారు. కార్డుదారులకు అందరికీ సక్రమంగా నిత్య వసర సరుకులు పంపిణీ చేయా లని ఎండియులకు సూచించారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న బత్యాల చెంగల్రాయుడు

చంద్రబాబు పునరాలోచన చేయాలి :'బత్యాల'

ప్రజాశక్తి-నందలూరు

రాజంపేట అసెంబ్లీ టికెట్ పై టిడిపి అధ్యక్షులు పునరాలోచించుకొని తనకు కేటాయించాలని బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు.గురువారం మండలంలోని పొత్తపి గ్రామంలో మూల స్థానేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. గ్రామస్తులను ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలకు అండగా నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేశానని చెప్పారు. తనకు అసెంబ్లీ సీటు ప్రకటిస్తే 50వేల ఓట్ల మెజార్టీతో గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇస్తానని చెప్పారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుధాకర్

వడదెబ్బపై జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వేసవి దృష్ట్యా వడదెబ్బపై ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని మండలంలోని చింతపర్తి పిహెచ్‌సి సూపర్‌వైజర్ సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని చింతపర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని చిన్న పిల్లలు, వృద్ధులు బయట తిరగకూడదని సూచించారు. వడదెబ్బ బారిన పడితే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భానుబి, ఎఎన్ఎం హృదయేశ్వరి, సిబ్బంది రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారాను స్వాధీనం చేసుకున్న సిఐ పులిశేఖర్

నాటుసారా తయారీ చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

నాటుసారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరమని వాల్మీకిపురం సిఐ పులిశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని చింతపర్తిలో సిఆర్‌పిఎఫ్ బలగాలతో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్మాణంలో ఆగిపోయిన ఓ ఇంట్లో 50 లీటర్ల నాటుసారాను గుర్తించి, సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడా నాటుసారా తయారీ, విక్రయాలు చేయకూడదని హెచ్చరించారు. ఎక్కడైనా నాటుసారా విక్రయాలు, తయారీ జరిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడైనా గలాటాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కర్ణాటక మద్యం అక్రమ రవాణా, డబ్బులు చేతులు మారడం వంటి వాటిపై నిఘా ఉంచామని, అలాంటి సంఘటనలు జరిగితే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నాగేశ్వరరావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ బలగాలు ఉన్నారు.

రూ.3.50 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రం గాలివీడు సమీపంలోని గేటు వద్ద గురువారం ఉదయం వాహనాల తనిఖీలలో భాగంగా ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.3.50లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఎలూరు జిల్లా కాటిపాడు చెందిన ఎం.నటరాజ అనే వ్యక్తి నుంచి రూ.2లక్షలు, ఎస్.వినోద్ కుమార్ అనే వ్యక్తి నుంచి రూ.1.50లక్షల నగదును గుర్తించామని వారు ఎటువంటి రసీదులు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరి ఇద్దరి నుంచి రూ.3.50లక్షల నగదును సీజ్ చేసినట్లు తెలిపారు.

సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి - రాయచోటి

ఆంధ్రప్రదేశ్ పేదల కోసం సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు ఒక్క లిబరేషన్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ రాయచోటి నియోజకవర్గ అభ్యర్థి అనంతపురం హరికృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి గ్రామ పంచాయతీ, దళిత కుటుంబానికి చెందిన అనంతపురం హరికృష్ణను రాయచోటి నియోజకవర్గ అభ్యర్థిగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రకటించారు. నేపథ్యంలో హరికృష్ణ పట్టణంలోని ఎన్‌జిఒ హోమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదల కోసం సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాయచోటి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. నియోజకవర్గ ప్రజలు తమ పార్టీని గెలిపిస్తే నియోజకవర్గ పరిధిలో మామిడి, టమోట పరిశ్రమలను తీసుకొస్తామని తెలియజేశారు.అటువంటి వారికి కూడా మన నియోజకవర్గంలోనే చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. త్వరలోనే ప్రిపరేషన్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించి ప్రజల్లోకి వస్తామని తెలిపారు. కార్యక్రమంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంద్ర, రెడ్డయ్య, నవీన్ కుమార్, రాజేష్, ఖలీల్‌బాషా, మహేష్ ,వెంకటరమణ, రామకృష్ణ ,రామాంజులు, బాలాజీ, నాగేంద్ర పాల్గొన్నారు.

గౌతమ్ స్కూల్లో ఘనంగా స్నాతకోత్సవం

ప్రజాశక్తి-గాలివీడు

విద్యార్థికి సర్టిఫికెట్ అందిస్తున్న ఎస్‌ఐ వెంకటప్రసాద్

పట్టణంలోని స్థానిక గౌతమ్ స్కూల్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల యజమాన్యం సింటు థామస్ ఇమ్మానియేల్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఎస్‌ఐ వెంకటప్రసాద్ చేతుల మీదుగా యూకేజీ చదివిన విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ కు ప్రమోషన్ పై వెళ్తున్న వారికి ఐదో తరగతి పూర్తి ఆరో తరగతికి వెళ్తున్న వారికి కాన్విగేషన్ సర్టిఫికెట్లను అందించారు. యూని వర్సిటీ స్థాయిలో కాన్వి గేషన్ సర్టిఫికెట్లు పొందడం అరుదని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు గౌతమ్ స్కూల్ యాజమాన్యం కాన్విగేషన్ సర్టిఫికెట్లను అందించడం హర్షణీ యమని ఎస్‌ఐ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, గరుడప్ప, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.